# 8

# పంచుకున్న వ్యక్తి

## (2 రాజులు 4:38-44)

ఏలీయా పరమునకు ఎత్తబడిన తరువాత, ఎలీషా అనేక "సహాయక" సూచక క్రియలు చేయడం ద్వారా తన సేవను ప్రారంభించాడు: యెరికోలో నీటిని శుద్ధిచేయడము. దాని తరువాత ఎంతో అద్భుతకరమైన సంఘటనలు, సైన్యాలను కాపాడడం, బాలుని బ్రతికించడం. ఈ పాఠములో మనం ఎలీషా యొక్క సేవకు సంబంధించిన సహాయక సూచక క్రియలు గమనిద్దాము, రెండు అద్భుతాలను గూర్చి మనం పఠనం చేద్దాం. అవి రెండు ఆహారానికి సంబంధించినవి, వాటిని నేను *పంచుకునే* అద్భుతాలని ఆలోచిస్తున్నాను.

### ఎలీషా పంచుకున్నాడు

**ఎలీషా తన ఆకుకూర వంటను పంచుకున్నాడు (4:38-41)**

ఈ కథ, "ఎలీషా గిల్గాలుకు వచ్చినప్పుడు" (38ఎ వచనం) ప్రారంభమౌతుంది. గిల్గాలు యోర్దాను లోయలో ఉన్నది. యెరికోనుండి ఎక్కువ దూరంగా లేదు. (133వ పేజీలోని పటమును చూడు.) గిల్గాలులో ప్రవక్తల పాఠశాల ఉన్నది. ఈ పాఠశాలను ప్రవక్త తరుచుగా దర్శించేవారు. ఈ కథ సమయంలో "ఆ దేశములో కరువు తీవ్రంగా ఉంది" (38బి). ఈ కరువు 8:1 వచనంలో ప్రస్తావించబడిన కరువులాంటిదే. విగ్రహారాధికులైన ఇశ్రాయేలీయుల పురజనులను శిక్షించటానికి ఏడు సంవత్సరాల కరువుని పంపించి వారు పశ్చాత్తాపముతో మోకాళ్ళపైపడి వేడుకునేటట్లు చేసాడు.

ఎలీషా షూనేమీ స్త్రీని ఈ కరువు సమయంలో వేరే చోటుకు పంపించాడు (8:1, 2), కానీ, అతను తర్ఫీదు పొందుచున్న విద్యార్థులు ఆ దేశములోనే నిలిచిపోయారు. ఈ విషయంల్లో ఒక తండ్రి కరువు సమయంలో లేక ప్రమాద సమయంలో కుటుంబ మొత్తాన్ని అపాయానికి దూరంగా పంపించివేసి తాను అక్కడే నిలిచి కష్టాలు ఎదుర్కోటానికైనా సిద్ధంగా ఉన్న సంఘటన నాకు గుర్తుకు వస్తుంది, ప్రవక్తల జీవితాలు అంత సులువుగా కొనసాగేవి కాదు (చూడు 4:1); ముఖ్యంగా ఈ కరువు సమయంలో మరీ భయంకరంగా ఉంటుంది, యఫ్. డబ్ల్యూ. కృమాచర్ గిల్గాలు ప్రాంతములో కరువు సంభవించినప్పుడు, ప్రవక్తల శిష్యుల పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో గొప్పగా చిత్రించుచున్నాడు.

> ఆ అందమైన దేశము ఎంత అంధవిహీనంగా తయారైయిందో చెప్పలేము, అంత నిర్జనంగా తయారైనది. కనుచూపు మేరకు పచ్చని అందాల పొలాలు పరుగులెత్తుచున్నా, బండ్లు దానిమ్మకాయలను, ధాన్యాన్ని నిండుగా నింపుకొని వెళ్ళుచుండగా బాగా పండి నిండుగా భారముతో నేలతాకుచున్న బరువైన ద్రాక్షా గెలలు ఎంత చూడముచ్చటగా ఉంటాయో.
>
> కానీ, యిప్పటి పరిస్థితి చూస్తే అంతా తారుమారు అయినాయి. భూమి అంతా నెర్రెలు బారి ఎండిపోయిన స్థితిలో మిగిలిపోయింది. పచ్చని పొలాలు ఎండిపోయిన స్థితిలో

> ఉన్నాయి, కోత కొడవళ్ళు తుప్పు పట్టిపోయినాయి. జనాభాలో ఎక్కువ శాతము కరువు కోరల్లో చిక్కుకొని కొట్టుమిట్టాడుచున్నారు. ప్రవక్తల శిష్యులు సైతం ఈ కరువు భీవత్సానికి గురైనారు.
>
> ఎలీషా గిల్గాలుకు వచ్చినప్పుడు ఒక చిన్న సమాజములో విషాధ ఛాయలు అలుముకున్నాయి. వారికున్న ఆ కొద్ది ధనధాన్యాలు అడుగంటిపోయినాయి. వారి వనములు బీడుబారిపోయినాయి. వారి జేబులు ఖాళీ అయినాయి.[1]

గిల్గాలుల్లో ఉన్న ప్రవక్తల శిష్యులు ఎలీషా రాకకోసం ఎదురు చూచారనడంలో ఎలాంటి అనుమానం లేదు. అతడు వచ్చిన తరువాత జ్ఞానయుక్తమైన అతని మాటలను వినడానికి సమకూడడం జరిగియుండవచ్చు (38సి వచనం). ఒక ప్రక్క వారు ఆకలితో అలమటిస్తుంటే మరో ప్రక్క ఎలీషా, ఆత్మీయ ఆహారంతో వారి ఆత్మలను నింపుచున్నాడు. వారికి దేవుని వాక్యాన్ని సహజంగా బోధిస్తూ కూడ ఎంతటి క్లిష్ట పరిస్థితులు సంభవించినా వారు మాత్రం వారి నమ్మకత్వమును విడనాడవద్దని మరీమరీ హెచ్చరిక చేస్తున్నాడు. బహుశ, యెహోవాకు వారు సమర్పించుకున్నప్పటికి ఎందుకు ఆ శ్రమలు వారికి సంభవించాయా అన్న ప్రశ్నకు జవాబు చెప్పుచు వారితో సంభాషించి ఉండవచ్చు.

తరువాత అది భోజన సమయమని ఎలీషా నిశ్చయించాడు. బహుశ ఒక వందమంది ఆకలితో అలమటిస్తున్న దృశ్యాన్ని వారి బాధను ఎలీషా చూచి ఉండవచ్చు (43 వచనం చూడు). (ఆకలితో ఉన్న వాళ్ళకు పాఠాలు నేర్పడం ఎంతో కష్టమైన పని.) బహుశ, ఆ దినము అది భోజనాల వేళ అయియ్యుండవచ్చు. ఎలీషా, "–పెద్ద కుండ పొయ్యిమీద పెట్టి ప్రవక్తల శిష్యులకు కూర వంట చేయుమని సెలవిచ్చెను" (38డి వచనం). గిల్గాలును దర్శించినప్పుడు, "ఆయన సేవకునికి" ప్రవక్తల అవసరతలను చూచుకొనుటకు బాధ్యతను అప్పగింపబడిన విద్యార్థియైయుండవచ్చు. బహుశ, అతడు గేహజీ కావచ్చు (12 వచనం). "పెద్ద కుండ," యిది అందరు కలిసి వండుకునే పెద్ద పాత్ర అయ్యి ఉండవచ్చు. నేను చిన్నప్పుడు, మా యింటి చుట్టు ప్రక్కవాళ్ళు ఎంత పెద్ద, పెద్ద లోహపు పాత్రలు వాడేవారో నేను గుర్తు చేసుకుంటున్నాను. ఈ పాత్ర వంటలు చేసుకోటానికి; నీళ్ళు కాచుకోటానికి; అంట్లు తోముకోటానికి; స్నానాలు చేయడానికి వాడుకుంటారు. బడులలో యిలాంటి "పెద్ద పెద్ద పాత్రలు" చూస్తూ ఉంటాము.

ఎలీషా ఆ పాఠశాలలో అతిథిగా వచ్చినప్పుడు విద్యార్థులు భోజన ఏర్పాటులు చేసి ఉంటారు. ఎలీషా ఈ వంట ఏర్పాట్లు తనే స్వయంగా చేయించాడని, ఏ వంటకాలు చేయాలో అని సూచించాడని అర్థం అవుతుంది. ఎలీషా, అందరికి పరిచయమైన వ్యక్తి కాబట్టి ఆయా సరకులను ప్రజలు అతనికి అప్పుడు తెచ్చి యిచ్చారని అర్థము అవుతుంది (42 వచనం చూడు). అతనికి అంతగా అవసరము లేదు; ఒంటరి వాడు కూడ. కానీ పదిమందికి పంచిపెట్టడానికి అతనికి గొప్ప మనస్సు ఉన్నది.

ఈ ఆకు కూరలు వండేవారు వంటకానికి ముందు కొద్దిగా మాంసము మసాలా దినుసులు యిరుగుపొరుగు వారి దగ్గర సమకూర్చుకొని దానికి కూరగాయలు జతచేసి వండుకునేవారు. ఒకవేళ మాంసం దొరకనట్టయితే కూరగాయలతోనే వంట చేసుకొని ఎంతో రుచిగా ఉన్నది అని అంటూ భుజించేవారు. ఎలీషా, శిష్యుడు వంటచేయడం మొదలు పెట్టినప్పుడు ప్రతి ఒక్కొక్క విద్యార్థి వచ్చి వాళ్ళ చేతులలో ఏమి ఉందో, ఆ కొద్దో గొప్పో ఆ పాత్రలలో వేస్తూ

ఉండేవారు (39 వచనం చూడు). ఒక సారి క్యాంపుకి వెళ్ళినప్పుడు ఒక సాయంత్రం వేళ ఆహారానికి తయారు చేసిన ప్రత్యేకమైన కూరను "హాబో, హాబో కూర" అని పిలిచేవారు. ప్రతి వ్యక్తి ఏదో ఒక ఆహారాన్ని పాత్రలో తీసికొనివచ్చి ఆ పెద్ద పాత్రలో పోసి వేడి చేసేవారు. మనం గనుక మంచి ఆకలిమీద ఉన్నట్టయితే మనము రుచి ఎరుగము.

ఈ గిల్గాలులో ఒక విద్యార్థి తాను తీసికొనిరావడానికి ఏమిలేనందున అతడు బయటికి వెళ్ళి కొన్ని "కూర ఆకులను ఏరడానికి పొలములోనికి వెళ్ళాడు" (39ఎ వచనం). కొన్ని అడవి మొక్కలు కూడ ఆహారానికి మంచివే, మా నాన్నగారు అప్పుడప్పుడు దగ్గరలో ఉన్న పొలానికి పంపించి, పచ్చ పచ్చ కూరాకులు ఏరుకొని రమ్మని నాకు పనిచెప్పేవాడు, ఆ రోజుల్లో ఇశ్రాయేలీయులలో కరువు సంభవించింది (38 వచనం). కాబట్టి కూర మొక్కలు అంత సులువుగా దొరికేవి కాదు. ఒక వ్యక్తి పొలములోనికి పోయినప్పుడు: "కూర ఆకులు ఏరుటకు" అతనికి వెఱ్ఱి ద్రాక్ష చెట్టు కనిపించినప్పుడు దాని గుణము అతడు ఎరుగడు గనుక అతడెంత ఉప్పొంగి పోయి ఉంటాడు (39బి, సి, వచనాలు). ఆ సంతోషంలో "దాన్ని వడి నిండా" కోసుకొనివచ్చాడు (39సి వచనం). నా చిన్నప్పుడు మా అమ్మమ్మ కోడిగ్రుడ్లు కొని తీసుకొని వచ్చేటప్పుడు వాటిని కొంగులో ముడివేసుకొని వచ్చేది, అదేవిధంగా తన అంగీ జేబులనిండా పోసుకొని వచ్చి ఉంటాడు.

ఈ "కూరాకులు" ఈ తీగల గుణము బహుశ బయటకు తెలియక పోవచ్చు కానీ, అవి విషముతోకూడినవి (40 వచనం). ప్రస్తుత లోకంలో బయటకు అనేక మొక్కలు మంచివిగా కనబడవచ్చు కానీ వాస్తవానికి అవి విషపూరితమై ఉంటాయి. ఇప్పుడు నాకు ఒకటి గుర్తువస్తుంది, అవి ఏవో కావు గానీ పుట్టగొడుగులు, నాకు పుట్టగొడుగులు అంటే చాలా యిష్టం – వాటిలో కొన్ని రకాలు నిన్ను చంపగలవు కూడ. ఈ కథలోని వ్యక్తివలె నాకు కూడ మంచివి ఏవో చెడ్డవి ఏవో తెలియదు. అలాంటప్పుడు మీరు నన్ను పొలములోనికి పంపి పుట్టగొడుగులు ఏరుకొని రమ్మని చెప్పడం కేవలం వృథా.

పాపం అతడు ఆ కూర తీగలను తీసికొనివచ్చి ఏదో మేలుచేయాలని అనుకోవడం ఎంతో అభినందనీయమే. అతడు "తిరిగి కూర కుండలో వేయడము" అమాయకపు పని (39సి వచనం). "దాని గుణమెరుగక" అని వాక్యభాగం అంటుంది (39బి వచనం). అక్కడున్న విద్యార్థులలో బయట మొక్కలయొక్క గుణములు ఎరిగినవారు ఏ ఒక్కరు కూడ లేరని అర్థము అవుతుంది.

ఆ కూర సలసల పొంగుతుంటే ఆ కమ్మనివాసన ఆ ప్రదేశమంతా వ్యాపించి ఉండవచ్చు. ఆ చుట్టు ఉన్నవారి నోరు ఊరి ఉండవచ్చు. పాపం వారందరికది మొట్టమొదటి కమ్మని కూర అయ్యియుండవచ్చు. చిట్టచివరికి ఆ కూర సిద్ధమైనది, అందరు చుట్టుచేరి ప్రార్థన చేసి ఉంటారు,[2] యిక "తినుటకు వారు వడ్డింపగ ప్రవక్తల శిష్యులు రుచిచూచి" (40ఎ వచనం). అక్కడ భూజించువారు ఎక్కువగా ఉండడం వలన అందరికి గిన్నెలలో పోసి ఉంటారు. పాపం కొందరు ఎంతో ఆత్రంగా రొట్టెను ఆ కూరలో ముంచి నోటిలో పెట్టుకొని ఉంటారు (40బి వచనం).

యింతలో వాతావరణం కలుషితమైనది, వారిలో ఒకరు "దైవజనుడా! కుండల్లో విషమున్నది" (40సి వచనం) అంటూ పెద్దగా కేకవేసాడు! ఆ కుండలో విషమున్నదని వారికి ఎలా తెలిసింది? బహుశ, అది చేదుగానైనా ఉండి ఉండవచ్చు, లేదా ఏదో వాసన కల్గి

ఉండవచ్చు. విద్యార్థుల్లో ఒకడు స్థానికంగా ఉన్నా మొక్కల గుణము ఎరిగి ఉన్నవాడు కాబట్టి ఈ విషపు మొక్క దానిలో కలిసిందని గ్రహించాడు. అప్పటికే కొందరికి వాంతులు మొదలై ఉండవచ్చు. యిక్కడ మన పాఠములో ఏమని ఉన్నదంటే వారు "తినక మానిరి" (40డి వచనం). పాపం ఆ రోజు భోజన కార్యక్రమం అందరిని నిరుత్సాహపర్చింది.

ఆ రోజు కొద్ది ఆహారం ఉన్నందున ఆ కుండలో ఏదైనా కొంత వేయడానికి వారు వెనుకంజవేయవచ్చు, ఎలీషా వారితో "పిండి కొంత తెమ్మనెను" (41ఎ వచనం). తరువాత ఈ యొక్క సమస్య పరిష్కారానికి వారందరిని పురమాయించి ఉంటాడు ఈ ప్రవక్త. ఆ పిండిని తీసికొనివచ్చినప్పుడు ఎలీషా దాన్ని ఆ కుండలో వేసాడు (41బి వచనం). ఆ కొద్ది పిండిని దానిలో వేసినంత మాత్రాన ఆ కుండలోని విషాన్ని విరుగగొట్టడం అనే ప్రక్రియ ఏమిటో? ఆ మలినమైన నీటిని కొంత ఉప్పు వేయుటలో దాన్ని శుద్ధ జలముగా చేయడం అనేది ప్రభువు లేకుండ, ఆయన సహాయం లేకుండ జరిగే విషయం కాదు (2 రాజులు 2:19-22) - మరొక్కసారి ఈ పద్ధతి ద్వారా శక్తి జనితం కాలేదు కానీ, ఎలీషా దేవునితో ఉన్న సంబంధ బాంధవ్యము ఈ అద్భుతాన్ని చేయగల్గింది.

తరువాత ఈ ప్రవక్త యిలా చెప్పాడు, "-కుండలో దానిని వేసి, జనులు భోజనము చేయుటకు వడ్డించమని చెప్పెను" (41సి వచనం). నేననుకుంటాను బహుశ కొందరు విద్యార్థులు అనుమానంతో వారి గిన్నెల వంక చూసి ఉండచ్చు, కానీ వారిలో ఒక ధైర్యవంతుడు తన రొట్టెను కూరలో ముంచుకోవడం నేను చూస్తున్నాను, అతను చిన్నగా తన నోటిలో పెట్టుకొని దాన్ని మింగి పెద్దగా నవ్వి ఆహా! ఎంత మధురం అని పెద్దగా నవ్వి ఉంటాడు, "యిక ఆ కుండలో విషమేమి లేదు" (41డి వచనం). ఎలీషా అందరితో కలిసి భుజిస్తున్నాడు కాబట్టి మిగతావారికి భోజనం చేయడంలో ఎలాంటి అభ్యంతరము లేదు.

## ఎలీషా తన రొట్టెను పంచుకున్నాడు (4:42-44)

తరువాత కథ ఎలీషా గిల్గాలులో ఉండగానే జరిగి ఉండవచ్చు. "ఒకడు బయల్షాలిషానుండి" (42ఎ వచనం). బయల్షాలిషా అనగా "ఇది షాలిషా అనే దేశములో ఒక ప్రాంతమై ఉండవచ్చు (లేక షాలిషా; చూడు 1 సమూయేలు 9:4), ఈ దేశము ఉత్తర ప్రాంత దిశగా ఉన్నది."[3] (133వ పేజీలోని పటమును చూడు). ఆ మనుష్యుడు "మొదటి పంటను దైవజనుడైన అతనికి కానుకగా ఇచ్చెను" (2 రాజులు 4:42బి). ఈ "ప్రథమ ఫలములు" మొట్టమొదటి కోతకాలములో వచ్చినవి, కాబట్టి అవి ప్రభువుకే అంకితము. సహజంగా మొట్ట మొదటి ప్రథము ఫలములు యాజకులకు అర్పించవలెను (లేవీయకాండము 23:10). కానీ, "నమ్మకమైన యాజకులు ఇశ్రాయేలులో లేరు, ఎవరైతే దేవునికి సమర్పించుకొని ఉన్నారో వారంతా ఎలీషాను నిజమైన దేవుని నిబంధనకు ప్రతినిధిగా ఉన్నట్లు గ్రహించారు."[4] అందువల్ల ఆ వ్యక్తి తన ప్రథమ ఫలములను ఎలీషా వద్దకే తెచ్చాడు.

ఆ వ్యక్తి తెచ్చినదేమనగా, "బాపతు యవల పిండితో చేయబడిన యిరువది రొట్టెలను, క్రొత్త గోధుమ వెన్నులను" తెచ్చెను (2 రాజులు 4:42సి). (యిక్కడ వందకిలోల "బస్తా" కాదు.) మూట అంటే ఒక చిన్న పర్సులాంటిది, ఏదో కొద్దిగ మాత్రమే తీసికొని వెళ్ళడానికి ఉపయోగపడుతుంది. అంటే యిక్కడ "రొట్టెలు" అంటే పెద్ద బండి చక్రంలాంటి రొట్టెలని అనుకోవద్దు. కానీ మామూలు రొట్టెల్లా భావించుకోండి. మరొక విషయం, బార్లీ రొట్టెలు

చేసుకోటానికి అంత అనువైన ధాన్యం కాదు. మరియు ఆ దేశములో కరువు కాటకము శాపంగా నిలిచిందన్న సంగతి మరచిపోవద్దు. "20 బార్లీ రొట్టెలు కొన్ని గోధుమ వెన్నులు" అర్పించేవారి యొక్క అర్పణలు ఎంతో ప్రాముఖ్యమైనవని చెప్పుకోవచ్చు. అది ప్రభువు పట్ల అతనికున్న భౌతిక భావాలు, ఎలీయా పట్ల ఉన్న భక్తి మర్యాదలు.

ఐదు బార్లీ రొట్టెలు ఒక చిన్న బాలునికి భోజనంగా సరిపోతాయి (చూడు యోహాను 6:9). 20 బార్లీ రొట్టెలు కొన్ని గోధుమ వెన్నులు ఎలీషాకు అతని సేవకునికి రెండు రోజుల ఆహారంగా సరిపోదు, ఒకవేళ ఎలీషా ఆ బహుమతిని తనకై దాచి పెట్టుకొని ఉంటే అడిగేవారు ఎవ్వరు ఉండరు. కానీ పంచిపెట్టే మంచి మనస్సుగలవాడు కాబట్టి, ఎలీషా అలాచేయడు, తనకు ఏదైనా ఉంటే అది నాది అని అనుకునేవాడు కాదు (అపొస్తలుల కార్యములు 4:32 చూడు). కానీ అది ప్రభువుది అని భావించేవాడు (కీర్తనలు 24:1; యోహాను 3:27; 1 కొరింథీయులకు 4:7). అందరు అది పంచుకోవాలి, అందువల్ల అతని సేవకునికి యిలా చెప్పాడు, "జనులు భోజనము చేయుటకు దాని వడ్డించమనెను" (2 రాజులు 4:42డి). "ఈ ప్రజలు" బహుశ ప్రవక్త శిష్యులై ఉంటారు. వీరిని అంతకముందు సంఘటనలో పోషించినవారు.

ఈ సేవకుడు ఎంతో అనుమానస్తుడు, వచనం 43లో "అతని పనివాడు – నూరుమందికి వడ్డించుటకు ఇవి యెంతవని చెప్పగా" (43ఎ వచనం). "ఈ సేవకుడు" బహుశ గేహజీ అయి ఉంటాడు; లోక రీతిగా మాట్లాడేవాడు, కాబట్టి (చూడు 5:20–27). ఈ విషయం నేను ఆలోచిస్తుంటే యేసు ప్రభువు 5 వేలమందికి ఆహారం పెట్టేటప్పుడు ఆయన శిష్యులు ముందుగా అన్న మాటలు గుర్తుకు వస్తున్నాయి. ఆయన ఈ కొద్ది ఆహారాన్ని 5 వేలమందికి పెట్టడం ఎంత అద్భుతం? (మత్తయి 14:17; మార్కు 6:37; యోహాను 6:8, 9 చూడు).

గేహజీ ఉద్దేశం చాల సులువుగా అర్థం చేసుకోవచ్చు. యిరవై చిన్న రొట్టెలు ఒక వంద మందికి పంచిపెట్టడం అంత సులువు కాదు. ఒక్కొక్కరికి ఒక చిన్న ముక్క రావచ్చునేమో? ప్రతి వ్యక్తి కొంచెము తీసికొని యింక మరలా అడగకుండ ఉండవలసినదే అతనికి మరో ఆలోచన కూడ వచ్చి ఉండవచ్చు: "యింత మందికిగల ఈ ఆహారాన్ని వీరికి యిచ్చివేస్తే మరి మేమేమి తినాలి?" అని అతడు అనుకొనియుండవచ్చు. అయినప్పటికి ప్రశ్నలు వేయడం గేహజీ పని మాత్రం కాదు. విధేయత చూపడమే అతని పని. యితడు సేవ చేస్తున్న తన యజమాని గొప్పవాడు అనే సంగతి అతడు మరచిపోయాడా, ఒకసారి గొప్పసైన్యానికి నీటిని సరఫరాచేసిన వాడని (2 రాజులు 3:9–20 చూడు) మరియు ఒక విధవరాలికోసం నూనెను రెట్టింపు చేస్తాడని (4:1–7) తన యజమానుని గూర్చి మరచిపోయాడా?

గేహజీ, యిలా వాదించి ఉండవచ్చు, "వంద మందిని ఇరవై రొట్టెలతో పోషించడం అంటే అది జరగకూడని పని!" ఈ పని నేను చేయను. యిది ఎవరికైనా సహజమే, అది మానవ నైజం కాబట్టి, ఒక్క రోజులో ఎవరైనా నన్ను అనేక మైళ్ళు ప్రయాణం చేయమని అడగటాన్ని ఊహించుకుంటున్నాను. అప్పుడు నేను నా శక్తి కొలది దినమంతా పరుగెత్తినా చీకటి పడేలోపల అక్కడికి చేరుకోలేను అని నేను నిరాకరిస్తాను. అప్పుడు నాకు సూచనలు యిచ్చిన వ్యక్తి యిలా అంటాడు, "నీవు నీవొక్కడి శక్తి మీదనే ఆధారపడి చేయమని నేను చెప్పడం లేదు సుమా! నేను నీకు నీవు అక్కడ చేరుకోవటానికి ప్రయాణ సౌకర్యం కల్పిస్తాను సుమా!" "నిజమే నా కాళ్ళమీద నేను ఇంతకాలమని నడవగలను! నాకు ఒక బండి ఒక

మోటారు సైకిలును గాని, అప్పుడుగాని అన్ని చేయగల సమర్థత జరుగుతుంది. గేహజీ అనుకున్నట్లే తమకై తాము ఏమిచేయగలరు అని తమ మట్టుకుతామే ఆలోచిస్తారుగాని *దేవుని సహాయంతో* ఏం చేయగలమో అన్న సంగతి ఆలోచించరు సుమా!

తన సేవకునికి ఆజ్ఞాపించడంలో ఎలీషా బహుశ కొంత ఆయాసం పడియుండొచ్చు, కోపం వచ్చియుండొచ్చు: "జనులు భోజనము చేయునట్లు వడ్డించుము" (43బి వచనం). ప్రవక్త యింకా యిలా అన్నాడు, "**యెహోవా** సెలవిచ్చినట్లు అది వారు తినిన తరువాత మిగిలిపోయెను" (43సి వచనం). "యెహోవా యిలాగు సెలవిచ్చాడు" అంటే ఈ పని "దేవునికి సమస్తము సాధ్యమే" (మత్తయి 19:26). "యింకా మిగిలెను" అనగా అందరూ తిన్న తర్వాత అని కాదు ప్రతి ఒక్కరు సంతృప్తిగా తిన్న తర్వాత యింకా మిగిలినది అని అర్థము.

గేహజీ గొణుక్కునివుంటాడు అని నేనను కొంటున్నా, అతడు, "పనివాడు వారికి (వందమందికి) వడ్డింపగా (రొట్ట మరియు ధాన్యం)" (44ఎ వచనం). సణుగుడు, గొణుగుడు, ఎంత గొణిగినా ఏం ప్రయోజనం లేదు. ఈ సేవకుడు అపనమ్మకస్తుడైనప్పటికి ఆ గుంపు అంతా బాగా సంతృప్తిగా తిన్న తరువాత – ప్రభువు చెప్పినట్టుగా ఆహారం మిగిలింది (44బి వచనం). తరువాత యేసు ప్రభువు కొన్ని చేపలు కొన్ని రొట్టెలతో జన సమూహమునకు ఆహారం వడ్డించిన సందర్భాలు మనకు గుర్తుచేయబడినవి (మత్తయి 14:20; 15:37).

ఈ అద్భుతం ఎలా జరిగిందో! మన పాఠ్యభాగములో చెప్పబడలేదు. బహుశ ఒక పెద్ద తరిగి పోని పాత్ర అయి ఉండవచ్చు (2 రాజులు 4:1–6), గేహజీ ఒక తరిగిపోని బస్తానుండి ఆహారాన్ని బయటికి తీస్తూ ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికి అద్భుతం జరిగిందా? లేదా? వందమంది భుజించినవారు ఈ ఆహారం ఎలావచ్చిందో, చూచి ఎంతో ఆశ్చర్యపడి ఉంటారు, కదా?

ఈ విధంగా, దేవుడు తనను నమ్ముకున్న వారిపట్ల శ్రద్ధ వహిస్తూ తన శక్తి ద్వారా వారిని కాపాడుకుంటాడు (మత్తయి 6:33). ఈ సందర్భంలో, ఎలీషా యొక్క దాతృత్వాన్ని, ఒక వ్యక్తి తనకున్న కొద్దిలో గానీ, గొప్పలో గానీ యితరులతో పంచుకోడాన్ని వెనుకంజవేయని స్వభావము గలవాడు కాబట్టి దేవుడు ఈ అద్భుతాన్ని చేయగలిగాడు.

## మనంకూడ యితరులతో పంచుకోవాలి

ఈ పాఠ్య భాగాన్ని మనం చదువుతున్నప్పుడు, అనుసరించవలసిన అనేక విధానాలు మనకి కనబడతాయి. ఉదాహరణకు, దేవుని యొక్క కృపగల హస్తం తనను నమ్ముకున్న వారికి ఎలా సహాయం చేస్తుందో అన్న విషయం ఈ ఆకుకూరను తిన్న ప్రవక్తల శిష్యులకు యిక తరువాత ఉండి ఉండవచ్చు, యింతలో ఎవరో తలుపు తట్టారు. ఎవరో ఒక వ్యక్తి ఒక బస్తానిండా బార్లీ రొట్టెలు మరియు ధాన్యం తీసికొని తలుపునొద్ద నిలిచి ఉండుట చూచారు. గడచిన అనేక సంవత్సరములలో ఎంతోమంది క్రైస్తవులు వారి అక్కరను యిబ్బందుల్లో ఎలా సహాయం అనుకోకుండ సంభవించిందో గమనిస్తూ ఆశ్చర్యపడి ఉండవచ్చు. "తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరికొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?" (రోమీయులకు 8:32).

మనలో కొంతమంది మన చుట్టు ఉన్న ప్రమాదాలను గమనిస్తూ "కుండలో విషమున్నది"

అనే పద సముదాయాన్ని అరువు తెచ్చుకుంటుంటాము. దాగియున్న ప్రమాదాలు అమాయకంగా మనకు "అగోచరంగా" ఉండవచ్చు:

- అనేక సినిమాలు, టీ. వి. కార్యక్రమాలు, పుస్తకాలు, సంగీతం.
- పొగ త్రాగడం మాదక ద్రవ్యాలు వాడడం.
- ఇహలోక సంబంధమైన భోగభాగ్యాలు, జీవిత విధానం.
- మత సంబంధమైన అమాయకపు అలవాట్లు పొరపాట్లు.

అవును, మనం చదివిన పాఠ్య భాగాన్నుండి అనేక అనుసరణీయమైన విషయాలను తెలుసుకుంటాము – ఏదిఎలావున్నా మనందరం ఎలీషా యొక్క దాతృత్వాన్ని మన మాదిరిగా తీసుకోవాలి, అనుసరించాలి.

**పంచుకోవడంలోని ప్రాధాన్యత**

పంచుకోవడం అనేది అంత సుళువుగా నేర్చుకోగల్గేది కాదు. మా చిన్న కుమార్తె సిండీ మూడు సంవత్సరాల ప్రాయంలో ఉన్నప్పుడు సండేస్కూలు టీచర్ ఈ పంచుకొనుటను గూర్చి తన క్లాసులో ఒక పాఠాన్ని నేర్పించింది. ఈ పాఠాన్ని వారి జీవితాలకు అనుసరణీయంగా చేయడానికి వాళ్ళ బొమ్మలు యితరులతో పంచుకోవడం కోసం ఒక అవకాశం యివ్వ బడింది. ఒక రోజు సిండీ పరుగెత్తుకుంటూ వెళ్ళి ఒక పిల్ల చేతిలో ఉన్న బొమ్మలాక్కుని ఆ పిల్లను ఒక చిన్న తన్నుతన్ని "ఇదిగో నాతో పంచుకో" అంటూ గదిమింది.

యిలా యితరులతో పంచుకోవడం అనేది అంత ఆసక్తికరమైన విషయం కాదు: మనం పంచుకోవాలని ప్రభువు మనలను ఆజ్ఞాపించుట మాత్రమే కాదు, ఆయన దాన్ని చేసి చూపించాడు. బాప్తిస్మమిచ్చు యోహాను తన శిష్యులతో యిలా అన్నాడు, "–రెండు అంగీలు గలవాడు ఏమియూ లేనివానికియ్యవలెననియు, ఆహారముగలవాడును అలాగే చేయవలెననియు వారితో చెప్పెను" (లూకా 3:11). యెరూషలేములోని క్రైస్తవులు "తమ చరస్థిరాస్తులను అమ్మి, అందరికిని వారి వారి అక్కరకొలది పంచిపెట్టిరి" (అపొస్తలుల కార్యములు 2:45). ఆహారము దేవుడే తయారు చేశాడని మనకు ప్రసాదిస్తున్నాడని పౌలు తెల్పియున్నాడు, "సత్యము విషయమై అనుభవజ్ఞానముగల విశ్వాసులు కృతాజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము" (1 తిమోతి 4:3). తిమోతి కూడ తన శ్రోతలతో, "వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము" (1 తిమోతి 6:18) అన్నాడు. హెబ్రీ పత్రిక గ్రంథకర్త, "ఉపకారమును ధర్మమును చేయ మరచిపోకుడి" (హెబ్రీయులకు 13:16ఎ) అంటున్నాడు.

ఈ విధంగా ఒకరితో పంచుకోవడం గూర్చి అనేక వాక్య భాగాలు బైబిల్లో ఉన్నాయి:

> కాబట్టి మనకు సమయము దొరికినకొలది అందరి యెడలను విశేషముగా విశ్వాస గృహమునకు చేరినవారియెడలను మేలు చేయుదము (గలతీయులకు 6:10).

> దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలుకలుగునిమిత్తము తన చేతులతో మంచి పనిచేయుచు కష్టపడవలెను (ఎఫెసీయులకు 4:28).

సహోదరుడైనను సహోదరియైనను దిగంబరులై ఆ నాటికి భోజనము లేక యున్నప్పుడు, మీలో ఎవడైనను శరీరమునకు కావలసినవాటిని ఇయ్యక సమాధానముగా వెళ్లుడి, చలికాచుకొనుడి, తృప్తిపొందుడని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? (యాకోబు 2:15, 16).

ఈ పంచుకోవడం అనేక అవకాశాలు మనకందిస్తుంది:

- మనకున్న ప్రతిదీ దేవునిదేనని అంగీకరించడం; మనకున్న దానికి మనం కేవలం గృహనిర్వాహకులమేనని భావించుకోవడం.
- దేవుని స్వభావంలోకి మారడం. ఆయన తనకున్న సమస్త "భాగ్యాలను" అనగా: తనకెంతో ప్రియుడైన కుమారుని, యేసు క్రీస్తుని మనకనుగ్రహించడమే.
- యితరులతో మన ప్రేమను క్రియారూపకంగా పంచుకొను అవకాశం తీసుకోవాలి.
- యితరులను సంతోషపర్చే అవకాశం మనం తీసుకోవాలి.
- మనలోని స్వార్థాన్ని చంపుకోవడంలో నిరంతరం పోరాటం చేయాలి. మనలో చాలామందిమి యితరులతో పంచుకోలేకపోతున్నామంటే అది నేను, నాది అనే వ్యక్తిగత స్వార్థం మాత్రమే. మనమంటాం, "నేను దీన్నంత కష్టపడి సంపాదించుకున్నాను, ఇదంతా నాది, నేను యితరులకెందుకివ్వాలి?" అని వాదిస్తాం. మనము ఆశీర్వదింపబడినామని మనము యితరులకు కూడ ఆశీర్వాదకరంగా ఉండాలని తెలుసుకోవాలని దేవుడు కోరుతున్నాడు.

యిప్పుడొక ఆక్షేపణ తలెత్తుతుంది: "కొంతమంది ఏదో ఒక బ్రతుకుదెరువు కోసం ప్రయత్నింతురు, ఎప్పుడూ యితరులమీద ఆధారపడి బ్రతకాలనుకుంటారు. యిక అలాంటి వాళ్ళతో ఏమి పంచుకోగలం, వారికి ఏం సహాయం చేయగలం చెప్పండి!" అనడమే కాదు. పౌలు కూడ ఈ మాట అన్నాడు, "-ఎవడైనను పనిచేయనొల్లనియెడల వాడు భోజనము చేయకూడదని మీకు ఆజ్ఞాపించితిమి గదా" (2 థెస్సలొనీకయులకు 3:10బి). తరుచుగా మనం ఎదుటి వ్యక్తి స్థితిగతులను గురించి అంతగా తెలిసికొనలేం. కాని మనకు తెలిసినంతవరకు అతను చేయగల్గింది బాగానే చేస్తున్నాడు. యితరులకు తీర్పుతీర్చకుండా మనం జాగ్రత్తపడాలి. ఒకవేళ పొరపాటుచేస్తే యితరులయందు దయచూపుట పట్ల పొరపాటు చేయకుందముగాక.

**పంచుకొనుటలో గల ఆశీర్వాదములు**

యిది గమనించండి: ఎలీషా యితరులతో పంచుకోవడంవలన బాధపడ్డాడా? అతనికాహారం ఏదైనా కొదువయిందా? ఆకలితో బాధపడినాడా? లేదే ఈ ప్రవక్తకు ఏమి కావాలో దాన్నంతటిని అనుగ్రహించి ఆశీర్వదించియున్నాడు. అంతేగాక యితరులకు తాను సహాయకరంగా నిలిచాను కదా అని అతనికెంతో సంతోషం, సంతృప్తి కలిగింది.

ఔదార్యంగలవారు ఒక అద్భుతమైన సత్యాన్ని నేర్చుకున్నారు: యితరులతో పంచుకోవడం వలన మనం నష్టపోము. మనం సామాన్యంగా పంచుకునే కొన్నింటి విషయాల్లో అది వాస్తవం.

ఉదాహరణగా మన సంతోషాన్ని పంచుకున్నట్టయితే మన సంతోషం రెండింతలవుతుందే గాని తరిగిపోదు. మన అభిప్రాయాన్ని యితరులతో పంచుకున్నప్పుడు మన అభిప్రాయాలు రెండింతలుగా పెరిగి మేలు కలుగుతుంది. నా స్నేహితుడొకడు ఈ రోజు పుష్పాల గురించి కూడ ఈ సూత్రమే వాస్తవమంటాడు. అతడు ఆ సంవత్సరంలోని మొదటి కాపు రోజా పుష్పాలను తెంపి యితరులతో పంచుకుంటాడు. యిక అప్పటినుండి ఆ సంవత్సరమంతా రోజాపూవ్వులు కాస్తూనే ఉంటాయి అంటాడతను.

బహుశ ఈ నియమము యితరవాటితో అనగా డబ్బు మనకు కలిగిన వస్తు సామాగ్రిల విషయంలో వాస్తవం కాకపోవచ్చు. ఏమైనప్పటికి అది ఎంతైనా సత్యమని ప్రభువు చెబుతున్నాడు. "ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; ... మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని చెప్పెను" (లూకా 6:38). అంతేకాదు ఆయనిలా అన్నాడు, "పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యము" (అపొస్తలుల కార్యములు 20:35). పౌలు యిలా వ్రాస్తున్నాడు,

> కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని యీ విషయమై చెప్పవచ్చును. సణుగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను; దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును (2 కొరింథీయులకు 9:6-8).

### ముగింపు

మనమంతా ఎలీషా మాదిరిని అవలంభించాలని నా ప్రార్థన. మనకేదియున్నా దాంట్లో యితరులతో పంచుకోవాలని, అలా పంచుకునే మంచి అలవాటు చేసుకోవాలి. "మనం ఎక్కువగా ఎంచుకోవడంతో సఫలులం కావాలంటే రోజు కొంచెం కొంచెం యివ్వడం ద్వారా నెరవేరగలదు."[5]

అన్నింటికంటే ప్రాముఖ్యమైంది మనం సువార్తను పంచుకోవడమే. అంటే యేసు క్రీస్తును గూర్చిన శుభవార్త. కొందరు ఈ కథలోవున్న మరణకారకమైన కుండతో కూరతో పాపమునుండి మనకు రక్షణతో పోల్చి చూస్తారు:

- పాపం మన జీవితాల్లోకి వచ్చినప్పుడు అది ఆత్మీయ మరణాన్ని తీసుకొనివస్తుంది – అలాగే చేదు తీగెలు ఆ కుండలోకి చావును తీసుకొచ్చాయి.
- మన మీద మనం ఆధారపడి ఆ పరిస్థితిని మార్చలేము – అదేవిధంగా ప్రవక్తల శిష్యులు కూడ నిస్సహాయులై ఏమి చేయలేక పెద్దగా అరిచారు.
- తన దగ్గరకు వచ్చేవారిని యేసు క్రీస్తు యొక్క రక్తము ద్వారా కడిగి వారి పాపాలను తుడిచివేస్తాడు దేవుడు, అదేవిధంగా ఆ పిండి ముద్ద విషాన్ని విరిచివేసింది.
- మన రక్షణలో కూడ మన పక్షంగా పాలుపొంపులు కలిగియుండాలని దేవుడు కోరుచున్నాడు – ఆ ఆహారం సిద్ధంచేయుటలో (ఆ వంటకం) ఎలీషా ఆ విద్యార్థులందరికి పని కల్పించాడు. ప్రభువు తనయందు నమ్మికయుంచాలని

మనలను కోరుతున్నాడు. ఆయన మరణ పునరుత్థానంలో మనం పూర్తి నమ్మిక యుంచాలని కోరుచున్నాడు (యోహాను 3:16), మన విషయమై ప్రాయశ్చిత్తపడాలని (లూకా 13:3), మన విశ్వాసాన్ని ఒప్పుకోవాలని (మత్తయి 10:32), బాప్తిస్మం తీసుకోవాలని (మార్కు 16:16), "అంతమువరకు" నమ్మకంగా ఉండాలని కోరుచున్నాడు (మత్తయి 10:22).

తాను అందించిన సహకారం, సహాయం ద్వారా వాళ్ళంతా ఆనందిస్తుంటే ఎలీషాకు పట్టరానంత సంతోషంతో చిరునవ్వు నవ్వివుంటాడు. నాకు కూడ అంతే, నేను అందించిన సువార్త ద్వారా మీరెంతో ఆశీర్వదించబడటం చూడ్డంకంటే నాకు సంతోషకరమైనదేమి ఉంటుంది చెప్పండి.

---

సూచనలు

[1]Adapted from F. W. Krummacher, *Elisha, a Prophet for Our Times* (Grand Rapids, Mich.: Kregel Publications, 1993), 71. [2]యిది యిక్కడ ప్రస్తావించబడలేదు. కాని అలాంటి ప్రార్థన సమాజంలో సర్వసాధారణమైనదిగా ఉండి యుండవచ్చు. [3]C. F. Keil and F. Delitzsch, "1 and 2 Kings," *Commentary on the Old Testament,* vol. 3, *1 and 2 Kings, 1 and 2 Chronicles, Ezra, Nehemiah, Esther* (Peabody, Mass.: Hendriksen Publishers, 1989), 315. [4]J. Robert Vannoy, notes on 2 Kings, *The NIV Study Bible*, ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 531. [5]Eleanor Doan, comp., *Speakers Sourcebook* (Grand Rapids, Mich.: Ministry Resources Library, Zondervan Publishing House, 1960), 224.